"బుజ్జి వచ్చిందా!" ఆదుర్దాగా అడిగాను మా ఆవిడను ఆఫీసు నుండి వస్తూనే.

"ఈ రోజు రాలేదండి" దీనంగా జవాబిచ్చిందావిడ.

ఉసూరంటూ కుర్చీలో కూలబడ్డాను.

ఎటుపోయిందో, ఏమైందో పిచ్చి ముండ! ఎవరైనా ఎత్తుకెళ్ళి పోయారో! ఏమో! తినటానికని. ముదనష్టపు వెధవలు. అయినా యిదే దొరికిందా తినటానికి. ముద్దొస్తూ, ముద్దొచ్చేంగా ఉందే వాటి

నెలా కోసుకుని తింటారో! దరిద్రం– ఇట్లాంటి పన్లు చేస్తారు కాబట్టే వెధవలకు జన్మంతా బీదరికమే" పిల్లుల్ని ఎత్తుకు పోయి తినేవాళ్ల గురించి గొణుగుతూనే ఉన్నదామె.

★ ★ ★ ★

అసలు మా యింటికి బుజ్జి ప్రవేశ మెలా జరిగిందంటే –

నేను ఆఫీసు నుండి వస్తున్నానొకరోజు.

బుజి పిల్లి పిల్లను కొందరు కుర్రాళ్లు ఎటుపోతే అటు తరుము తున్నారు.

అది దిక్కుతోచక పరుగెడు తున్నది అటూ, యిటూ. పెద్ద కుక్క ఒకటి దానిని పీకటానికి ఎగబడి వస్తున్నది.

అదంతా చూస్తున్న నేను గబుక్కున ఆ పిల్లి పిల్లను ఎత్తుకున్నాను. లేకుంటే కుక్కవాత పడిపోయేదే అది.

దాన్ని యింటికి తెచ్చి డాబాపై వదిలి పెట్టాను.

మా ఆవిడ ఏ పనిలో ఉందో చూడలేదు.

నేనిలా యింటి కొచ్చానో లేదో వర్షం పడటం మొదలైంది.

బుజ్జి

శ్రీమతి శ్రీరంగరాజు విజయలక్ష్మి

డాబా పైకెళ్ళాను. అది వర్షంలో తడిసి పోతుందేమో! తెద్దామని.

అది నాకంటే ముందే ఛెంగు ఛెంగున క్రిందకి దూకి వచ్చి మంచం క్రింద దూరింది.

మా ఆవిడ చూడనే చూసింది.

"పిల్లులంటే నాకు ఎలర్జీ. ముందు దాన్ని బయటపడేయక పోతే నేనూరుకోనని" చిందులు త్రొక్కిందావిడ.

మంచం క్రిందకు చీపురు కట్ట చూపించి, బెదిరించి తోలింది. వర్షంలో తడిసిపోతూ.... అరుస్తోందది పాపం!

"అదేమంటుందని. బెదురుగొడ్డులా అట్లా చేస్తావ్ దాన్ని" అంటూ కోప్పడ్డాను.

ఆవిడ కసరటం, అయినా అది యింట్లోకి వస్తూ ఉండటం కొన్ని రోజులు నడిచిందా తతంగం.

కాల క్రమేణా మా ఆవిడకు కూడా మచ్చికై పోయిందది.

"బుజ్జీ.... బుల్లీ" అంటూ ముద్దుగా పిలుస్తుండేది దాన్ని ఆవిడ.

అది ఎంత దూరంలో ఉన్నా ఆమె "బుజ్జీ" అని పిలవగానే "మ్యావ్.... మియావ్" అంటూ గెంతుతూ వచ్చి, ఆవిడ కాళ్ళకు చుట్టుకుని తిరుగుతుండేది.

ఎలుకల కోసం బయట కెళ్ళే ఏ కుక్కలైనా పీకుతా యేమోనని మాంసం కొనుక్కొచ్చి పెడుతుండేవాడిని. ఉదయం మాంసం, సాయంత్రం వేయించిన చేపల ముక్కలు తెచ్చేవాడిని. "బ్రాహ్మణులం- యిదేం ఖర్మండీ!" అని ముందు విసుక్కున్నా ఆ తర్వాత వేయించిన చేప ముక్కల్లోని ముళ్ళన్నీ తీసి, శుభ్రంగా పొడి పొడిగా చేసి, నలిపి పెట్టేది దానికి మా ఆవిడ.

అదీ ముద్దుగా చిన్న పిల్లల్లా మారాం చేసేది.

కుర్చీలలో, మంచం మీదా, దానిష్ట మొచ్చిన చోట హాయిగా పడుకునేది.

దోమతెర కడితే, అందులో దూరి తనొక్కతే పొదవుగా, మంచం మధ్యలో పడుకునేది.

దాన్ని లేపటం యిష్టంలేక చలిగా ఉన్నాసరే మేమిద్దరం దోమలు కుడుతున్నా భరించి, కింద పడుకునేవాళ్ళం.

* * * *

కాస్త పెద్దదయింది బుజ్జి. స్నేహాలు ఎక్కువయ్యాయి దానికి.

సాటి పిల్లులతో కలిసి, ఎటో వెళ్ళిపోతుండేది.

ఆడపిల్లుల కోసమో, ఏమో వెతుకుతూ వెళ్ళి, ఒక్కోసారి ఐదారు రోజులు రావటం మానేసేది.

మా ఆవిడ మరీ దిగులుపడి పోతుండేది అలాంటప్పుడు.

ప్రతి డాబా మీదకూ, గోడల వేపు కళ్ళు చికిలించుకుని చూస్తుండేది కన్పిస్తుందేమోనని.

"అయ్యో! ఎలుకల కోసం కూర్చుని, ఏ డ్రయినేజ్ గోతిలో నో పడిపోయుంటుందేమో!" అని బాధ పడేది.

పిల్లి వెధవ లూరుకోరు గదా! రాళ్ళతో కొట్టటం, తరమటం చేస్తుంటారు పిల్లుల్ని.

పెద్దవాళ్ళు వారించరు అలాంటి పిల్లల చేష్టలను. పైగా వాళ్ళే, పిల్లి లంటే పులులో, సింహాలో, దయ్యాలో, భూతాలో అన్నట్లు చిన్నప్పటి నుంచీ పిల్లలలో ఒకవిధమైన భయాన్ని కల్గిస్తుంటారు.

అందుకే పిల్లలు వాటిని కొట్టి, తరిమి, అవి అటూ, యిటూ పరుగెత్తు తుంటే చూసి పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు.

మూగ జీవాల పట్ల అలా అలా వాళ్ళలో క్రూర భావం పెంపొందు తుంటుంది వయసు పైబడే కొలదీ.

అన్నం మిగిలి పోయినప్పుడు కాస్త పెరుగులో నో, మజ్జిగలో నో ఉప్పు వేసి కలిపి పెడితే చక్కగా తినిపోతాయి పిల్లులు.

అలా వాటిపట్ల జాలి ప్రదర్శించి, మనకున్నంతలో వాటికి కొద్దిగా అన్నమది పెడితే అవి దొంగతనంగా కిటికీ గుండా దూకి యింట్లో చొరబడి పాలు త్రాగే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి గదా! అన్పిస్తుంది నాకు.

పిల్లి లుండ బట్టే ఎలుకల బారి నుండి రక్షించబడు తున్నాం మనం. లేకపోతే దేశమంతా ఎలుకల మయమై దిక్కుతోచక అలమటించి పోతారు జనం.

మనుషుల పురోగతికి సహకరించే మూగజీవాల పట్ల జాలి చూపే ఆనవాయితీ లేదు జనాలకు.

అందుకే మనుషులు జాలి లేకుండా తరిమి కొడతారు కాబట్టే అవి ముఖ్యంగా ఆడపిల్లులు పిల్లల్ని తీసుకుని యిళ్ళు మారుస్తూ ఉంటాయి.

వాటికి సురక్షిత ప్రదేశం దొరికితే ఎందుకలా చేస్తాయి? ఈ మనుషుల వల్ల వాటికి రక్షణ లేదు అని నాకు బోలెడు జాలి వాటి మీద.

ఏదో యింత ఎంగిలికూడో, ఏదో తిని జాలిగా యిళ్ళ ముందు పడుండే కుక్కలంటేనూ, తమ స్వార్థం కోసం క్రూరాత్ములైన మనుషులు, తల్లి దగ్గఱ పాలు త్రాగనీయకుండా, తిండి పెట్టకుండా నిలువునా ఎండ బెట్టితే, ఆకలిక తాళ లేక అరచి అరచి చచ్చిపోయే గేదె దూడ లంటేనూ....

రేపు జరగబోయే ఫంక్షన్‌కు ముందే తెచ్చి కట్టి పడేసిన మేక దాని చావు నూహించుకుంటూ చూసే దీనమైన చూపులూ, అరుపులూ అంటే కూడా నా గుండెలు అవిసేటంతటి బాధకు గురవుతాను నేను.

* * * *

ఒకసారి పది రోజుల తర్వాత వచ్చింది "బుజ్జి" ఎక్కడికో వెళ్ళి.

వస్తూనే మా యిద్దరి కాళ్ళ వద్ద పడుకుని తన ముందు కాళ్ళు రెండూ మా యిద్దరి కాళ్ళమీదా మార్చి మార్చి వేస్తూ, మూగ చూపులు చూసింది క్షమించమన్నట్లుగానో, ఏమో! మరి.

అట్లా మూడు, నాలుగుసార్లు ఎటో పోవటం, కొన్నాళ్ళకు రావటం చేస్తుండేది. బాగా చిక్కిపోయి ఉండేది అలాంటప్పుడు.

మిగతా పిల్లులతో కలసి, సరదాగా ఎటో వెళ్ళిపోయి, మళ్ళీ ఇల్లు వెతుక్కోలేక అట్లా కొన్ని రోజులకు వస్తుందేమో అనుకునేవాడ్ని నేను.

ఎందుకంటే పల్లెటూళ్ళలోలాగా విశాలంగాకాక యిరు కిరుకుగా అష్టదిగ్బంధంగా ఉంటాయి గదా సిటీలోయిళ్ళు.

దాని కిబ్బందవుతుందని యిద్దరం కలసి కనీసం సినిమాకు కూడా వెళ్ళటం మానేశాం.

మాంసం, చేపలకూ దాని ఖర్చు రోజు కు పదిరూపాయల దాకా అయ్యేది. జీతం చాలక చిన్న చిన్న అప్పులు చేసేవాడ్ని.

ఎక్కడికన్నా వెళ్లాల్సి ఉంటే ఒకళ్ళం యింట్లో ఉండి మరొకరం వెళ్ళేవాళ్ళం.

ఈమధ్య బుజ్జి వెళ్ళి నెలదాటింది.

అది వెళ్ళినరోజు ఉగాది పండుగ.

మదిలో ఉండి దానికి మాంసం తేవటం ఆలస్యం మైంది నాకు.

మామూలుగా ఆలస్యమైనా తెచ్చి పెట్టేదాకా

నిద్రపోతుండేది.

ఆరోజెందుకో పదేపదే కాళ్ళు పట్టుకున్నది.

సాయంత్రం వెళ్ళటమే, యిహ మరి రాలేదు.

దానిమీద చెప్పలేని ప్రేమ మా యిద్దరికీ.

పిల్లలు కూడా లేరేమో! ఈమధ్య అది అసలే రాక పోయేసరికి మా ఆవిడ మరి మంచం పడుతుందేమో అన్నంతగా రోగిష్టి దానిలా తయారయింది.

'పిల్లల్లేకపోతే, పిల్లల్ని పెంచుకో' మనే సామెతను నిజంచేస్తూ, కడుపున పుట్టిన బిడ్డ దేశాలు పట్టిపోతే ఎంత దుఃఖం కలుగుతుందో అంతా బాధనీ మేమిద్దరం అనుభవించాము.

బుజ్జి వెళ్ళిపోయిందనే దిగులుతో వరండాలో నుండి బయటకు చూస్తూ కూర్చున్నాను ఒక సెలవురోజు.

నా కొలీగ్ మోహనమూర్తి మా యింటికే వస్తూ కనిపించాడు.

వస్తూనే, "ఏవిటోయ్! అంత డల్‌గా ఉన్నావు?" అంటూ పలకరించాడు.

బుజ్జి సంగతి చెప్పాను. మనసులో బాధ మరొకరికి చెప్పుకుంటే పొందే ఉపశమనంలాంటిది కలిగింది.

వింటూనే పకపకా నవ్వాడు.

"ఓయ్ నీ పిచ్చిగూలా! పిల్లిపోయిందని జీవితమే ఐపోయినట్లు దిగులు పడేవాళ్లను నిన్నే చూస్తున్నాను. దానికి మీ యింట్లో అంతవరకు ఋణముంది. పోయింది. అంతే. అని తేల్చి పారేశాడు.

నాకు చటుక్కున ఒక విషయం తట్టింది.

"అయితే మూర్తీ! అలా 'కర్మ' సిద్ధాంతాన్ని అన్నింటికీ వర్తింప చేసుకో రెందుకోయ్ మనుషులు. యాక్సిడెంట్‌లో పోతేనూ, ఆత్మ హత్యలు చేసుకుంటేనూ, హత్య కావించబడితేనూ, రేప్‌కు గురికాబడితేనూ అలా జరగాలుంది కాబట్టి జరిగిందని అనుకోరెం మరి! వాటి గురించి ఎంక్వయిరీలు, అరెస్టులు, ఎన్నో చేయిస్తారు గదా! అట్లా అనుకోకపోబట్టే 'బుజ్జి' గురించి నేను అంతులేని దిగులూ పడుతున్నాను" అన్నాను బాధగా.

"సరేలే. ఎవరిపిచ్చి వారి కానందం. పిచ్చి ముదిరింది.... తలకు రోకలి చుట్టమన్నట్లుంది నీ వ్యవహారం. కాస్త మార్పుగా ఉంటుంది. అలా తిరిగి వద్దాం పద" అంటూ బలవంతంగా బయటకు తీసి కెళ్ళాడు మూర్తి.

* * * *

కాలచక్రంలో మూడు నెలలు గడిచి పోయాయి.

"బుజ్జి"ని అంత ప్రేమగా చూసినా అది వెళ్ళి పోవటానికి ఒక కారణం ఉందని పించింది నాకు.

ఒక్కొ వీధిలో ఒక్కొ గండు పిల్లే ఉండి, ఆ ఒక్కతే ఆ వీధిలో ఉండే ఆడపిల్లుల్తో జత కట్టాలని [illegible]తేమో! ఐదారు యిళ్ళ అవతల ఉంటే గండు పిల్లి (యీ బుజ్జి తండ్రే) బుజ్జిని చిన్నగా ఉన్నప్పుడు మూతులు నాకి ముద్దు పెట్టుకుని ప్రేమగా చూసేది. పెద్ద దయిన "బుజ్జి" (వాటిల్లో

పాటా పక్షీ

డా. సి. నారాయణరెడ్డి

ఎన్ని పక్షులు పాడుతున్నాయి
ఇంట్లో దూరిన ఆకాశంలో
ఏవీ ఆ గూళ్ళు?
ఎక్కడివీ గుక్కతిప్పని నోళ్ళు?
మబ్బుల రొదల్ని కరిగించి
మాటలుగా మార్చుకున్నాయా?
చిచ్చు పిడుగుల్ని మచ్చిక చేసి
ఒళ్ళో దాచుకుని
లల్లబీలు పాడుతున్నాయా?
పాటకూ పక్షికీ
చూపుకూ అక్షికీ
ఉన్న సంబంధం
ఉదధికీ నదికీ తెలుసు
కాంక్షకూ కాలానికీ తెలుసు

బుజ్జి

ఎదుగుదల చాలా త్వరగా జరిగి పోతుంది) తన తోటి ఆడపిల్లులతో జత కట్టటం గమనించిన గండుపిల్లి బుజ్జి రాత్రి పూట బయటకు షికారు వెళ్ళినప్పుడు చావగొట్టేది. మేమెంత తరిమినా వాటని విడదీయటం మావల్ల అయేదికాదు.

ఇలా అది వెళ్తుందనగా యీ గండు పిల్లి పగలు కూడా బుజ్జిని చావగొడుతుండేది, అది బయటకు వెళ్తే.

అందువల్ల కూడా అదెటో వెళ్ళి పోయిందని పించింది నాకు.

నేను గమనించిన మరో విషయం పిల్లులలో వరసా, వావిలు ఉండవు. అన్న చెల్లెలితో, తండ్రి కూతురితో యిలా జత కడతాయి. ఆ ఋతు సమయంలో ఆడపిల్లి రెండు, మూడు గండు పిల్లులతో తిరుగు తుంది. ఆ యీర్ష్యవల్ల గండు పిల్లులు బొచ్చంతా పీక్కుని రక్తం కారేలా తన్ను కుంటాయి. ఆడపిల్లి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుండి పోతుంది.

పిల్లి మసిలిన ఇల్లు కదా! అవి వాసన ద్వారా అన్నీ గ్రహించ గలవు కాబట్టి, మా యింటికి కొన్ని పిల్లులు వస్తూ పోతూండేవి. ముఖ్యంగా రాత్రులప్పుడు. వాటికి వినికిడి శక్తీ అపారమే.

అన్నం, పెరుగూ కలిపి మెట్ల కింద పెడితే ఏవో తిని పోతుండేవి. అంతేగానీ, దొంగతనంగా పాలు త్రాగటమూ, పెరుగు తినటమూ చేసేవి కావు. "బుజ్జి" అంతే. పెడితే తప్ప ఎదురుగా ఉన్నా ఎగబడేది కాదు.

మాంసం, చేపల ఖర్చు లేదిప్పుడు. అయినా బుజ్జి లేని లోటు మాకు అత్యంత బాధాకరమే.

* * * *

ఆ రోజు ఎందుకో బాగా వర్షంగా ఉన్నది.

ఒక తెల్ల పిల్లి. బొద్దుగా అందంగా ఉన్నది. రెండు చిన్న పిల్లుల్ని తీసుకుని మా యింటికి వచ్చింది. లోపలకు పిలిస్తే తప్పు రాలేదది.

బుజ్జిగా, ముద్దుగా ఉన్నాయని మా ఆవిడ యింట్లోకి తెచ్చింది వాటిని.

"మాంసం అలవాటు వీటికి చెయ్యొద్దు. అప్పుల పాలవుతాం" అని ఆవిడ ఎంత మొత్తుకున్నా వినకుండా, మళ్ళీ తెచ్చి పెట్టడం మొదలెట్టాను నేను.

తల్లిపిల్లి వాటికి రోజూ ఎలుకను తెచ్చి యిచ్చేది. అది తినకపోతే వాటి భాషలో కోప్పడేది అది. అది తినీ, యీ మాంసమూ తిని, వాటికి పడకనో, ఏమో కక్కటం, యిల్లంతా ఏరగటం చేసేవి.

ఒక్కొ రోజు తెల్లవారే సరికి మంచం క్రింద అంతా ఏరుగుళ్ళుండేవి. ఇల్లంతా కంపు లేచిపోయేది.

వానల రోజులు. పొడి మట్టి దొరకటం దుర్లభం కదా!

ఇనుప బొచ్చెలలో మట్టిపోసి, మూలల్లో పెడితే, వాట్లో దొడ్డికి కూర్చునేవి ఆ పిల్లి పిల్లలు రెండూ. పెద్ద పిల్లి ఎటూ బయట కెళ్తుంది.

ఇల్లంతా తుడిచీ, తుడిచీ ఎప్పుడూ తడి, లసలస. ఇల్లంతా ఏరుగుళ్ళు. అదంతా ఎత్తి పోయలేక మా ఆవిడ నన్ను తిట్టిపోసేది మాంసం తెచ్చిపెట్టొద్దని.

"అలవాటయిం తర్వాత అవి ఊరుకుంటాయా! పీక్కు తినవూ తెచ్చి పెట్టమని" అని కసిరేవాడిని నేనావిడను.

"మీ మూర్ఖత్వం మీదేకానీ, ఎదుటి మనిషిని అర్థం చేసుకోరు గదా" అంటూ విసుక్కునేదావిడ.

ఆ పిల్లు లేరిగే పెంట వాసనతో, నాలుగు నెలలు సరిగా నిద్రలేక, నరక బాధ పడ్డాము.

ఆ పిల్లుల తల్లి మళ్ళీ గర్భిణి.

ఇప్పుడున్న పిల్లలు పుట్టబోయే పిల్లలకు ఎక్కడ అడ్డు వస్తాయోనని, ఆ తల్లి వాటిని దగ్గఱకు రానీయకుండా "బుస" కొట్టేది. ఎటైనా వెళ్ళిపొమ్మనే సూచనగా.

అంతవరకూ కడుపులో పెట్టుకుని, పాలిచ్చి, కంటికి రెప్పలా చూసిన తల్లి అట్లా దరి చేరనివ్వక పోయేసరికి పిల్లి కూనలు బిక్క మొహం వేసుకుని, చూస్తుండేవి దీనంగా తల్లి వేపు.

నా గుండె తరుక్కు పోయేది అదంతా చూస్తుంటే.

"మీ దొక్కే ఆడమనసని" కోప్పడేది మా ఆవిడ నన్ను.

* * * *

నెలల గడిచి పోయాయి "బుజ్జి" ముండ వెళ్ళి. ఈ మధ్య ఒకటే గుర్తొస్తున్నది. అట్లా అని దాన్ని మర్చిపోయిందెప్పుడు గనక!

పోటీపడినప్పుడు ఒకరు జయిస్తే మరొకరికి అపజయం కలుగుతున్నది. పూర్వం రాజులు ఇతర రాజ్యాలను ఆక్రమించదలచినప్పుడూ, తమ ప్రాభవాన్ని వెల్లడించదలచినప్పుడూ యుద్ధం చెయ్యడం జరిగేది. ఒకప్పుడు వారు విజయం సాధించవచ్చు. ఒకప్పుడు అపజయాన్ని పొందనూ వచ్చును. అపజయం కలిగినప్పుడు నిరుత్సాహపడక- మరొకసారి జయం కలగవచ్చు-నని ధైర్యంతో ఉండవలెను. అలా ధైర్యం లేకపోతే మనిషి క్రుంగిపోయే పరిస్థితి యేర్పడవచ్చును.

విద్యార్థులు, బాగా కృషి చేసినా, సమయస్ఫూర్తి లేకనో, మరే కారణం వల్లనో పరీక్షలప్పుడు బాగా వ్రాయలేక కృతార్థులు కాకపోవచ్చును. ఒకసారి పరీక్ష తప్పిన వారు మరొకసారి ఉత్తమశ్రేణిలో నే ఉత్తీర్ణులు కావచ్చును. ఇలాటి సంఘటనలను ఎన్నింటినో మనం చూస్తూనే ఉన్నాము.

వారి వారి బుద్ధికౌశల్యాన్ని పరిశీలించుటకు వక్తృత్వంలోనూ, వ్యాస రచనలోనూ పోటీలు పెట్టి, వాటిలో నెగ్గిన వారికి బహుమతులు ఇవ్వడం ఆచారం. ఆ పోటీలలో అర్హులైన వారే పాల్గొంటారు. కాని, వారిలో ఒక్కరే విజయం పొందుతారు. అయినా, తక్కిన వారికి నిరుత్సాహం కలుగకుండ, మరొకసారి ప్రయత్నించడానికి ప్రోత్సాహంగా మరికొన్ని బహుమతులను ఇస్తూ ఉంటారు. అందువల్ల నెగ్గని వారు తిరిగి ప్రయత్నించడానికి ఉత్సాహంతో సంసిద్ధులు కాగలరు.

ఇక క్రీడారంగాన్ని తీసుకుందాం. ప్రపంచ విఖ్యాతిని పొంది ఎన్నో విజయాలు సాధించి, బహూకృతులను అందుకొన్న ప్రసిద్ధ క్రీడాకారులే ఒక్కొక్కప్పుడు అపజయం పొందడం జరుగుతూ వుంటుంది. ఆ అపజయాన్ని వారు ఎంత మాత్రం లెక్క చెయ్యరు. ధైర్యాన్ని విడువరు. మరొకసారి తప్పక విజయం పొందగలమనే దీమా వారికి తప్పక ఉంటుంది.

కలిమి, లేములను సరిసమానంగానే భావించడం విచక్షణులకు సహజగుణం. ఆ విధంగానే జయాన్ని పొందేటప్పుడు అధికోత్సాహాన్నీ, అపజయం పొందేటప్పుడు ఎక్కువ విచారాన్నీ పాటించక, జయాపజయాలను సరిసమానంగా పరిగణించటం ఎంతో అవసరం.

-బులుసు వేంకట రమణయ్య

పిల్లుల పిచ్చి నాకెంతవరకు పోయిందంటే పత్రికలలో వాటి గురించి ఏది వ్రాసి ఉన్నా చదివేవాడిని అత్యంతోత్సాహంతో. నా ఆత్మీయుల గురించిన సమాచారం చదివానన్న సంతృప్తిని పొందేవాడిని.

ఏ పిల్లిని చూసినా "బుజ్జి" తలపుకు వచ్చి నా సంబంధీకులను చూసినంత ఆనందం పొందేవాణ్ణి.

* * * *

ఒకరోజు యిప్పుడున్న పెద్ద పిల్లీ, దానికి కొద్ది దూరంలో రెండు పిల్లి పిల్లలూ గడపలో కూర్చుని ఉన్నాయి.

పెద్ద పిల్లెందుకో ఎదురింటి గోడపైకి చూస్తూ... "ఊ" అంటూ మూలుగుతోంది.

"మ్యావ్" అనే మాటనే వివిధ సందర్భాలలో రకరకాలుగా భావాన్ని వ్యక్తం చేస్తాయి పిల్లులు.

"ఏమున్నదా అక్కడ" అని అటు చూస్తూ మ్రాన్పడి పోయాను.

అక్కడ ఉన్న దెవరో కాదు. మా బుజ్జి. బంగారు రంగులో ఉన్న మా బుజ్జి బుల్లి.

పిలిస్తే వచ్చేదే!

వస్తే అదీ, యిదీ కొట్టుకుంటాయి. గోలవుతుంది.

అదొచ్చిందని వీటిని వెళ్ల గొట్టలేము. అది వెళ్ళినప్పటి నుంచీ యివి బాగా అలవాటయ్యాయి మాకు.

మా ఆవిడ చూడలేదు బుజ్జి నిప్పుడు. చూస్తే పిలిచేదే. అదంటే ఆవిడ కమితమైన ప్రేమ.

ఆవిడ దొడ్లో అవతల లింటావిడతో ఏదో మాట్లాడుతోంది.

నేను "బుజ్జి"నే చూస్తున్నాను.

అది నన్ను చూస్తున్నది.

ఐదు నిముషాలు గడిచాయి.

ఏమనుకుందో లేచింది బుజ్జి.

ఒక్కసారి నావేపు, యీ పిల్లుల వేపూ చూసింది.

ఎందుకో నాకు గుండె బరువెక్కినట్లయింది. దాని చూపులు చూస్తుంటే.

వెనక్కి తిరిగి చూడకుండా గోడమీద నడుస్తూ వెళ్ళి పోయింది గమ్యం తెలియని బాటసారిలా.

నాకు దుఃఖ మాగింది కాదు.

మగాణ్ణనే విషయం మరచి వెక్కి వెక్కి, కదలి కదలి ఏడ్చాను.

కొన్నేళ్ళు కాలగర్భంలో కలసి పోయాయి. కానీ మా "బుజ్జి"ని మాత్రం మళ్ళీ మేము చూడలేక పోయాము. □